$$A^{-1} = \begin{bmatrix} -\frac{1}{4} & \frac{3}{4} & -1 \\ \frac{3}{4} & -\frac{1}{4} & 0 \\ -\frac{1}{4} & -\frac{1}{4} & 1 \end{bmatrix}$$

3. $A = \begin{bmatrix} 1 & -2 & 3 \\ 0 & -1 & 4 \\ -2 & 2 & 1 \end{bmatrix}$ **అయితే** $(A')^{-1}$ **కనుక్కోండి**

సాధన: $A = \begin{bmatrix} 1 & -2 & 3 \\ 0 & -1 & 4 \\ -2 & 2 & 1 \end{bmatrix}$

$$A^1 = \begin{bmatrix} 1 & 0 & -2 \\ -2 & -1 & 2 \\ 3 & 4 & 1 \end{bmatrix}$$

$$\text{del } (A^1) = 1\,(-1-8) + 0 - 2\,(-8+3)$$

$$= -9 + 0 + 10 = 1 \neq 0$$

A^1 యొక్క సహగుణవయమాత్రిక $= \begin{bmatrix} -9 & 8 & -5 \\ -8 & 7 & -4 \\ -2 & 2 & -1 \end{bmatrix}$

A^1 యొక్క అనుబంధ మాత్రిక $= \begin{bmatrix} -9 & -8 & -2 \\ 8 & 7 & 2 \\ -5 & -4 & -1 \end{bmatrix}$

$$(A^1)^{-1} = \frac{\text{Adj}(A^1)}{\det(A^1)} = \begin{bmatrix} -9 & -8 & -2 \\ 8 & 7 & 2 \\ -5 & -4 & -1 \end{bmatrix}$$

4. $A = \begin{bmatrix} -1 & -2 & -2 \\ 2 & 1 & -2 \\ 2 & -2 & 1 \end{bmatrix}$ **అయితే** $\text{adj}A = 3A^1$ **అని చూపి** A^{-1} **కనుక్కోండి**

సాధన: $A = \begin{bmatrix} -1 & -2 & -2 \\ 2 & 1 & -2 \\ 2 & -2 & 1 \end{bmatrix}$

$$A^1 = \begin{bmatrix} -1 & 2 & 2 \\ -2 & 1 & -2 \\ -2 & -2 & 1 \end{bmatrix}$$

$$3A^1 = 3\begin{bmatrix} -1 & 2 & 2 \\ -2 & 1 & -2 \\ -2 & -2 & 1 \end{bmatrix}$$

$$3A^1 = \begin{bmatrix} -3 & 6 & 6 \\ -6 & 3 & -6 \\ -6 & -6 & 3 \end{bmatrix} \quad ....(1)$$

మాత్రిక A యొక్క సహగునవయ మాత్రిక $= \begin{bmatrix} -3 & -6 & -6 \\ 6 & 3 & -6 \\ 6 & -6 & 3 \end{bmatrix}$

$$\text{Adj}A = \begin{bmatrix} -3 & -6 & -6 \\ 6 & 3 & -6 \\ 6 & -6 & 3 \end{bmatrix}^T = \begin{bmatrix} -3 & 6 & 6 \\ -6 & 3 & -6 \\ -6 & -6 & 3 \end{bmatrix} \quad ....(2)$$

(1), (2) ల నుండి, Adj A = $3A^1$

$\det A = -1(1-4) + 2(2+4) - 2(-4-2)$

$= 3 + 12 + 12 = 27 \neq 0$

$$A^{-1} = \frac{\text{Adj}\,A}{\det A} = \frac{1}{27}\begin{bmatrix} -3 & 6 & 6 \\ -6 & 3 & -6 \\ -6 & -6 & 3 \end{bmatrix}$$

$$A^{-1} = \begin{bmatrix} -\frac{3}{27} & \frac{6}{27} & \frac{6}{27} \\ -\frac{6}{27} & \frac{3}{27} & -\frac{6}{27} \\ -\frac{6}{27} & \frac{-6}{27} & \frac{3}{27} \end{bmatrix} = \frac{1}{9}\begin{bmatrix} -1 & 2 & 2 \\ -2 & 1 & -2 \\ -2 & -2 & 1 \end{bmatrix}$$

5. $3A = \begin{bmatrix} 1 & 2 & 2 \\ 2 & 1 & -2 \\ -2 & 2 & -1 \end{bmatrix}$ **అయితే** $A^{-1} = A^T$ **అని చూపండి.**

సాధన: $3A = \begin{bmatrix} 1 & 2 & 2 \\ 2 & 1 & -2 \\ -2 & 2 & -1 \end{bmatrix}$

$$A = \frac{1}{3}\begin{bmatrix} 1 & 2 & 2 \\ 2 & 1 & -2 \\ -2 & 2 & -1 \end{bmatrix}$$

$$AA^T = I \Rightarrow A^{-1} = A^T$$

$$A^T = \frac{1}{3}\begin{bmatrix} 1 & 2 & -2 \\ 2 & 1 & 2 \\ 2 & -2 & -1 \end{bmatrix}$$

$$A \times A^T = \frac{1}{3}\begin{bmatrix} 1 & 2 & 2 \\ 2 & 1 & -2 \\ -2 & 2 & -1 \end{bmatrix} \times \frac{1}{3}\begin{bmatrix} 1 & 2 & -2 \\ 2 & 1 & 2 \\ 2 & -2 & -1 \end{bmatrix}$$

$$= \frac{1}{9}\begin{bmatrix} 1+4+4 & 2+2-4 & -2+4-2 \\ 2+2-4 & 4+1+4 & -4+2+2 \\ -2+4-2 & -4+2+2 & 4+4+1 \end{bmatrix}$$

$$= \frac{1}{9}\begin{bmatrix}9 & 0 & 0\\0 & 9 & 0\\0 & 0 & 9\end{bmatrix} = \begin{bmatrix}1 & 0 & 0\\0 & 1 & 0\\0 & 0 & 1\end{bmatrix} = I$$

$AA^T = I$

$A^{-1} = A^T$

ఏకఘాత సమీకరణ వ్యవస్థ సాధన పద్ధతులు

క్రేమర్ నియమం

$a_1x + b_1y + c_1z = d_1$

$a_2x + b_2y + c_2z = d_2$

$a_3x + b_3y + c_3z = d_3$ అనే సమీకరణ వ్యవస్థను తీసుకుందాం

$\Rightarrow$ ఇక్కడ $A = \begin{bmatrix}a_1 & b_1 & c_1\\a_2 & b_2 & c_2\\a_3 & b_3 & c_3\end{bmatrix}$ సాధారణ మాత్రిక అనుకుందాం

$\Rightarrow$ $D = \begin{bmatrix}d_1\\d_2\\d_3\end{bmatrix}$ అయితే $AX = D$ సమీకరణానికి $X = \begin{bmatrix}x\\y\\z\end{bmatrix}$ ఒక సాధన అనుకొనుము.

$\Rightarrow$ $\Delta = \begin{vmatrix}a_1 & b_1 & c_1\\a_2 & b_2 & c_2\\a_3 & b_3 & c_3\end{vmatrix}$ అనుకొనుము.

అప్పుడు $x\Delta = \begin{vmatrix}a_1x & b_1 & c_1\\a_2x & b_2 & c_2\\a_3x & b_3 & c_3\end{vmatrix}$

$C_1 \to C_1 + yC_2 + zC_3$ చేస్తే

$$x\Delta = \begin{vmatrix}a_1x+b_1y+c_1z & b_1 & c_1\\a_2x+b_2y+c_2z & b_2 & c_2\\a_3x+b_3y+c_3z & b_3 & c_3\end{vmatrix} = \begin{vmatrix}d_1 & b_1 & c_1\\d_2 & b_2 & c_2\\d_3 & b_3 & c_3\end{vmatrix}$$

$\therefore$ $\Delta_1 = \begin{vmatrix}d_1 & b_1 & c_1\\d_2 & b_2 & c_2\\d_3 & b_3 & c_3\end{vmatrix}$ అయితే $x = \dfrac{\Delta_1}{\Delta}$

ఇదే విధంగా $\Delta_2 = \begin{vmatrix} a_1 & d_1 & c_1 \\ a_2 & d_2 & c_2 \\ a_3 & d_3 & c_3 \end{vmatrix}$ అయితే $y = \dfrac{\Delta_2}{\Delta}$

$\Delta_3 = \begin{vmatrix} a_1 & b_1 & d_1 \\ a_2 & b_2 & d_2 \\ a_3 & b_3 & d_3 \end{vmatrix}$ అయితే $z = \dfrac{\Delta_3}{\Delta}$ అని చూపవచ్చు.

$\dfrac{x}{\Delta_1} = \dfrac{y}{\Delta_2} = \dfrac{z}{\Delta_3} = \dfrac{1}{\Delta}$ దీనినే క్రేమర్ నియమం అంటారు.

మాత్రిక విలోమ పద్ధతి

మాత్రిక సమీకరణం AX = D లో A సాధారణ మాత్రిక అనుకొందాం. అప్పుడు A^{-1} కనుక్కోవచ్చు.

$$AX = D \Leftrightarrow A^{-1}(AX) = A^{-1}D$$

$$(A^{-1}A)X = A^{-1}D$$

$$IX = A^{-1}D$$

$X = A^{-1}D$ దీని నుంచి x, y, z తెలుస్తాయి.

6. కింది సమకాలిక ఏకఘాత సమీకరణాలను క్రేమర్ నియమం ఉపయోగించి సాధించండి.

$3x + 4y + 5z = 18,\ 2x - y + 8z = 13\quad 5x - 2y + 7z = 20$

సాధన: $3x + 4y + 5z = 18,$

$2x - y + 8z = 13$

$5x - 2y + 7z = 20$

$$A = \begin{bmatrix} 3 & 4 & 5 \\ 2 & -1 & 8 \\ 5 & -2 & 7 \end{bmatrix}\quad X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}\quad D = \begin{bmatrix} 18 \\ 13 \\ 20 \end{bmatrix}$$

దత్త సమీకరణాల మాత్రికా సమీకరణ రూపం AX = D అవుతుంది.

$$\Delta = \det A = \begin{bmatrix} 3 & 4 & 5 \\ 2 & -1 & 8 \\ 5 & -2 & 7 \end{bmatrix}$$

$$= 3(-7+16) - 4(14-40) + 5(-4+5)$$

$$= 3(9) - 4(-26) + 5(1)$$

$= 27 + 104 + 5 = 136 \neq 0$

కాబట్టి దత్త సమీకరణాలను క్రేమర్ నియమం ఉపయోగించి సాధించవచ్చు.

$$\Delta_1 = \begin{vmatrix} 18 & 4 & 5 \\ 13 & -1 & 8 \\ 20 & -2 & 7 \end{vmatrix} = 408$$

$$\Delta_2 = \begin{vmatrix} 3 & 18 & 5 \\ 2 & 13 & 8 \\ 5 & 20 & 7 \end{vmatrix} = 136$$

$$\Delta_3 = \begin{vmatrix} 3 & 4 & 18 \\ 2 & -1 & 13 \\ 5 & -2 & 20 \end{vmatrix} = 136$$

కాబట్టి క్రామర్ నియమం ప్రకారం

$$x = \frac{\Delta_1}{\Delta} = \frac{408}{136} = 3$$

$$y = \frac{\Delta_2}{\Delta} = \frac{136}{136} = 1$$

$$z = \frac{\Delta_3}{\Delta} = \frac{136}{136} = 1$$

దత్త సమీకరణాల సాధన $\boxed{x = 3,\ y = 1,\ z = 1}$

7. కింది సమీకరణ వ్యవస్థలను క్రేమర్ నియమంతో సాధించండి.

(i) $5x - 6y + 4z = 15$, $7x + 4y - 3z = 19$, $2x + y + 6z = 46$

సాధన: (i) $5x - 6y + 4z = 15$,

$7x + 4y - 3z = 19$,

$2x + y + 6z = 46$

$$\det A = \begin{bmatrix} 5 & -6 & 4 \\ 7 & 4 & -3 \\ 2 & 1 & 6 \end{bmatrix},\ D = \begin{bmatrix} 15 \\ 19 \\ 46 \end{bmatrix}\ X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}$$

$$\det A = \Delta = \begin{bmatrix} 5 & -6 & 4 \\ 7 & 4 & -3 \\ 2 & 1 & 6 \end{bmatrix} = 5(24 + 3) + 6\,(42 + 6) + 4\,(7-8)$$

$$= 135 + 288 - 4$$

$$\Delta = 419 \neq 0$$

$$\Delta_1 = \begin{vmatrix} 15 & -6 & 4 \\ 19 & 4 & -3 \\ 46 & 1 & 6 \end{vmatrix} = 1257$$

$$\Delta_2 = \begin{vmatrix} 5 & 15 & 4 \\ 7 & 19 & -3 \\ 2 & 46 & 6 \end{vmatrix} = 1676$$

$$\Delta_3 = \begin{vmatrix} 5 & -6 & 15 \\ 7 & 4 & 19 \\ 2 & 1 & 46 \end{vmatrix} = 2514$$

క్రేమర్ నియమం నుండి

$$x = \frac{\Delta_1}{\Delta} = \frac{1257}{419} = 3$$

$$y = \frac{\Delta_2}{\Delta} = \frac{1676}{419} = 4$$

$$z = \frac{\Delta_3}{\Delta} = \frac{2514}{419} = 6$$

$$\therefore \boxed{x = 3,\ y = 4,\ z = 6}$$

(ii) $x + y + z = 1$

$2x + 2y + 3z = 6$

$x + 4y + 9z = 3$

సాధన: $A = \begin{bmatrix} 1 & 1 & 1 \\ 2 & 2 & 3 \\ 1 & 4 & 9 \end{bmatrix}$, $D = \begin{bmatrix} 1 \\ 6 \\ 3 \end{bmatrix}$, $X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}$

$$\det A = \Delta = \begin{vmatrix} 1 & 1 & 1 \\ 2 & 2 & 3 \\ 1 & 4 & 9 \end{vmatrix} = 1(18 - 12) - 1\,(18 - 3) + 1\,(8 - 2)$$

$$\Delta = 6 - 15 + 6 = -3 \neq 0$$

$$\Delta_1 = \begin{vmatrix} 1 & 1 & 1 \\ 6 & 2 & 3 \\ 3 & 4 & 9 \end{vmatrix} = -21$$

$$\Delta_2 = \begin{vmatrix} 1 & 1 & 1 \\ 2 & 6 & 3 \\ 1 & 3 & 9 \end{vmatrix} = 30$$

$$\Delta_3 = \begin{vmatrix} 1 & 1 & 1 \\ 2 & 2 & 6 \\ 1 & 4 & 3 \end{vmatrix} = -12$$

క్రేమర్ నియమం నుండి

$$x = \frac{\Delta_1}{\Delta} = \frac{-21}{-3} = 7$$

$$y = \frac{\Delta_2}{\Delta} = \frac{30}{-3} = -10$$

$$z = \frac{\Delta_3}{\Delta} = \frac{-12}{-3} = 4$$

$$\therefore \boxed{x = 7,\; y = -10,\; z = 4}$$

(iii) $x - y + 3z = 5$

$4x + 2y - z = 0$

$-x + 3y + z = 5$

సాధన: $A = \begin{bmatrix} 1 & -1 & 3 \\ 4 & 2 & -1 \\ -1 & 3 & 1 \end{bmatrix}$, $D = \begin{bmatrix} 5 \\ 0 \\ 5 \end{bmatrix}$, $X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}$

$$\det A = \Delta = \begin{vmatrix} 1 & -1 & 3 \\ 4 & 2 & -1 \\ -1 & 3 & 1 \end{vmatrix} = 1(2 + 3) + 1\,(4 - 1) + 3\,(12 + 2) = 5 + 3 + 42 = 50 \neq 0$$

$$\Delta_1 = \begin{vmatrix} 5 & -1 & 3 \\ 0 & 2 & -1 \\ 5 & 3 & 1 \end{vmatrix} = 0$$

$$\Delta_2 = \begin{vmatrix} 1 & 5 & 3 \\ 4 & 0 & -1 \\ -1 & 5 & 1 \end{vmatrix} = 50$$

$$\Delta_3 = \begin{vmatrix} 1 & -1 & 5 \\ 4 & 2 & 0 \\ -1 & 3 & 5 \end{vmatrix} = 100$$

క్రేమర్ నియమం నుండి

$$x = \frac{\Delta_1}{\Delta} = \frac{0}{50} = 0$$

$$y = \frac{\Delta_2}{\Delta} = \frac{50}{50} = 1$$

$$z = \frac{\Delta_3}{\Delta} = \frac{100}{50} = 2$$

$$\therefore \boxed{x = 0,\ y = 1,\ z = 2}$$

(iv) $x + y + z = 9$

$2x + 5y + 7z = 52$

$2x + y - z = 0$

సాధన: $A = \begin{bmatrix} 1 & 1 & 1 \\ 2 & 5 & 7 \\ 2 & 1 & -1 \end{bmatrix}$, $D = \begin{bmatrix} 9 \\ 52 \\ 0 \end{bmatrix}$, $X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}$

$$\det A = \Delta = \begin{vmatrix} 1 & 1 & 1 \\ 2 & 5 & 7 \\ 2 & 1 & -1 \end{vmatrix} = 1(-5-7) - 1(-2-14) + 1(2-10)$$

$$= -12 + 16 - 8 = -4 \neq 0$$

$$\Delta = -4$$

$$\Delta_1 = \begin{vmatrix} 9 & 1 & 1 \\ 52 & 5 & 7 \\ 0 & 1 & -1 \end{vmatrix} = -4$$

$$\Delta_2 = \begin{vmatrix} 1 & 9 & 1 \\ 2 & 52 & 7 \\ 2 & 0 & -1 \end{vmatrix} = -12$$

$$\Delta_3 = \begin{vmatrix} 1 & 1 & 9 \\ 2 & 5 & 52 \\ 2 & 1 & 0 \end{vmatrix} = -20$$

క్రేమర్ నియమం నుండి

$$x = \frac{\Delta_1}{\Delta} = \frac{-4}{-4} = 1$$

$$y = \frac{\Delta_2}{\Delta} = \frac{-12}{-4} = 3$$

$$z = \frac{\Delta_3}{\Delta} = \frac{-20}{-4} = 5$$

$$\boxed{\therefore \quad x = 1,\ y = 3,\ z = 5}$$

8. కింది సమకాలిక ఏకఘాత సమీకరణాలను మాత్రికా విలోమ పద్ధతినుపయోగించి సాధించండి.

i) $3x + 4y + 5z = 18$, $2x - y - 8z = 13$, $5x - 2y + 7z = 20$

సాధన: $3x + 4y + 5z = 18$

$2x - y - 8z = 13$

$5x - 2y + 7z = 20$

దత్త సమీకరణాల మాత్రిక సమీకరణ రూపం AX = D అవుతుంది.

$$A = \begin{bmatrix} 3 & 4 & 5 \\ 2 & -1 & 8 \\ 5 & -2 & 7 \end{bmatrix}, X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}, \ D = \begin{bmatrix} 18 \\ 13 \\ 20 \end{bmatrix}$$

$$\det A = \Delta = \begin{vmatrix} 3 & 4 & 5 \\ 2 & -1 & 8 \\ 5 & -2 & 7 \end{vmatrix} = 3(-7 + 16) - 4\,(14 - 40) + 5\,(-4 + 5)$$

$$= 27 + 104 + 5 = 136 \neq 0$$

A యొక్క సహగుణావయవ మాత్రిక $= \begin{bmatrix} 9 & 26 & 1 \\ -38 & -4 & 26 \\ 37 & -14 & -11 \end{bmatrix}$

$$\text{Adj A} = \begin{bmatrix} 9 & -38 & 37 \\ 26 & -4 & -14 \\ 1 & 26 & -11 \end{bmatrix}$$

$$X = A^{-1} D$$

$$X = \left(\frac{\text{Adj A}}{\det A}\right).D$$

$$= \frac{1}{136}\begin{bmatrix} 9 & -38 & 37 \\ 26 & -4 & -14 \\ 1 & 26 & -11 \end{bmatrix}\begin{bmatrix} 18 \\ 13 \\ 20 \end{bmatrix}$$

$$= \frac{1}{136}\begin{bmatrix} 408 \\ 136 \\ 136 \end{bmatrix}$$

$$X = \begin{bmatrix} 3 \\ 1 \\ 1 \end{bmatrix} \Rightarrow \boxed{x = 3,\ y = 1,\ z = 1}$$

(ii) $2x - y + 3z = 9$

$x + y + z = 6$

$x - y + z = 2$

సాధన: $A = \begin{bmatrix} 2 & -1 & 3 \\ 1 & 1 & 1 \\ 1 & -1 & 1 \end{bmatrix}, X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}, D = \begin{bmatrix} 9 \\ 6 \\ 2 \end{bmatrix}$

$$\boxed{AX = D \Rightarrow X = A^{-1}D}$$

$$\det A = \Delta = \begin{vmatrix} 2 & -1 & 3 \\ 1 & 1 & 1 \\ 1 & -1 & 1 \end{vmatrix} = 2\ (1 + 1) + 1\ (0 - 0) + 3\ (-1 - 1)$$

$$= 4 - 6 = -2 \neq 0$$

A మాత్రిక యొక్క సహగుణావయవమాత్రిక $= \begin{bmatrix} 2 & 0 & -2 \\ -2 & -1 & 1 \\ -4 & 1 & 3 \end{bmatrix}$

$$\text{Adj A} = \begin{bmatrix} 2 & -2 & -4 \\ 0 & -1 & 1 \\ -2 & 1 & 3 \end{bmatrix}$$

$$X = A^{-1} D$$

$$X = \left(\frac{\text{AdjA}}{\det A}\right) . D$$

$$X = \frac{1}{-2}\begin{bmatrix} 2 & -2 & -4 \\ 0 & -1 & 1 \\ -2 & 1 & 3 \end{bmatrix} \cdot \begin{bmatrix} 9 \\ 6 \\ 2 \end{bmatrix}$$

$$X = \frac{1}{-2}\begin{bmatrix} -2 \\ -4 \\ -6 \end{bmatrix}$$

$$X = \begin{bmatrix} 1 \\ 2 \\ 3 \end{bmatrix} \Rightarrow \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 1 \\ 2 \\ 3 \end{bmatrix}$$

$$\boxed{\therefore \quad x = 1,\ y = 2,\ \ z = 3}$$

(iii) $x + y + z = 1$

$2x + 2y + 3z = 6$

$x + 4y + 9z = 3$

సాధన: $A = \begin{bmatrix} 1 & 1 & 1 \\ 2 & 2 & 3 \\ 1 & 4 & 9 \end{bmatrix}, X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}, \ D = \begin{bmatrix} 1 \\ 6 \\ 3 \end{bmatrix}$

$$\boxed{AX = D \Rightarrow X = A^{-1}D}$$

$$\det A = \begin{vmatrix} 1 & 1 & 1 \\ 2 & 2 & 3 \\ 1 & 4 & 9 \end{vmatrix} = 1\,(18-12) - 1\,(18-3) + 1\,(8-2)$$

$$= 6 - 15 + 6 = -3 \neq 0$$

$\det A \neq 0 = -3$

A మాత్రిక యొక్క సహగుణావయవమాత్రిక $= \begin{bmatrix} 6 & -15 & 6 \\ -5 & 8 & -3 \\ 1 & -1 & 0 \end{bmatrix}$

$$\text{Adj } A = \begin{bmatrix} 6 & -5 & 1 \\ -15 & 8 & -1 \\ 6 & -3 & 0 \end{bmatrix}$$

$X = A^{-1} D$

$$X = \left(\frac{\text{Adj } A}{\det A}\right) . D$$

$$X = -\frac{1}{3}\begin{bmatrix} 6 & -5 & 1 \\ -15 & 8 & -1 \\ 6 & -3 & 0 \end{bmatrix} \cdot \begin{bmatrix} 1 \\ 6 \\ 3 \end{bmatrix}$$

$$\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = -\frac{1}{3}\begin{bmatrix} -21 \\ 30 \\ -12 \end{bmatrix} = \begin{bmatrix} 7 \\ -10 \\ 4 \end{bmatrix}$$

$$\boxed{\therefore \quad x = 7,\ y = -10,\ z = 4}$$

(iv) $2x - y + 3z = 8$

$-x + 2y + z = 4$

$3x + y - 4z = 0$

సాధన: $A = \begin{bmatrix} 2 & -1 & 3 \\ -1 & 2 & 1 \\ 3 & 1 & -4 \end{bmatrix}, X = \begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix}, \ D = \begin{bmatrix} 8 \\ 4 \\ 0 \end{bmatrix}$

$$\boxed{AX = D \Rightarrow X = A^{-1}D}$$

$$\det A = \begin{vmatrix} 2 & -1 & 3 \\ -1 & 2 & 1 \\ 3 & 1 & -4 \end{vmatrix} = 2(-8-1) + 1(4-3) + 3(-1-6)$$

$$= -18 + 1 - 21 = -38 \neq 0$$

$\det A = -38 \neq 0$

A మాత్రిక యొక్క సహగుణావయవమాత్రిక $= \begin{bmatrix} -9 & -1 & -7 \\ -1 & -17 & -5 \\ -7 & -5 & 3 \end{bmatrix}$

$$\text{Adj } A = \begin{bmatrix} -9 & -1 & -7 \\ -1 & -17 & -5 \\ -7 & -5 & 3 \end{bmatrix}$$

$$X = A^{-1} D$$

$$X = \left(\frac{\text{A}d\text{JA}}{\det A} \right) . D$$

$$X = -\frac{1}{38} \begin{bmatrix} -9 & -1 & -7 \\ -1 & -17 & -5 \\ -7 & -5 & 3 \end{bmatrix} \begin{bmatrix} 8 \\ 4 \\ 0 \end{bmatrix}$$

$$X = -\frac{1}{38} \begin{bmatrix} -76 \\ -76 \\ -76 \end{bmatrix} = \begin{bmatrix} 1 \\ 1 \\ 1 \end{bmatrix}$$

$$\begin{bmatrix} x \\ y \\ z \end{bmatrix} = \begin{bmatrix} 1 \\ 1 \\ 1 \end{bmatrix}$$

$$\boxed{\therefore \quad x = 1, \; y = 1, \quad z = 1}$$

Practise Problems

1. $A = \begin{bmatrix} 3 & -3 & 4 \\ 2 & -3 & 4 \\ 0 & -1 & 1 \end{bmatrix}$ అయితే $A^{-1} = A^3$ అని చూపండి

2. క్రింది సమీకరణ వ్యవస్థలను క్రేమర్ నియమం ద్వారా సాధించండి.

   (i) $2x - y + 3z = 9, x + y + z = 6, \ x - y + z = 2$

   (ii) $2x - y + 3z = 8, \ -x + 2y + z = 4, \ 3x + y - 4z = 0$

   (iii) $2x - y + 8z = 13, \ 3x + 4y + 5z = 18, \ 5x - 2y + 7z = 20$

3. కింది సమీకరణ వ్యవస్థలను మాత్రికా విలోమ పద్ధతిలో సాధించండి.

   (i) $x + y + z = 1, 2x + 2y + 3z = 6, \ x + 4y + 9z = 3$

   (ii) $x - y + 3z = 5, \ 4x + 2y - z = 0, \ -x + 3y + z = 5$

   (iii) $x + y + z = 9, \ 2x + 5y + 7z = 52, \ 2x + y - z = 0$

❖❖❖❖❖

యూనిట్ **4**

సదిశల సంకలనం

- **అదిశలు :** పరిమాణం ఉండి, దిశ లేని భౌతికరాశులను 'అదిశలు' అంటారు.

  ఉదా॥ పొడవు, ఘనపరిమాణం, ఉష్ణోగ్రత.

- **సదిశలు:** పరిమాణం మరియు దిశ కలిగిన భౌతిక రాశులను 'సదిశలు' అంటారు.

  ఉదా॥ వేగం, స్థానభ్రంశం, బలం.

- **స్థాన సదిశ:** 'O', 'P'లు అంతరాళంలో ఏవేని రెండు బిందువులు. 'O' తొలిబిందువు మరియు 'P' తుదిబిందువుగా గల సదిశ $\overline{OP}$ ని, 'O' పరంగా బిందువు 'P' యొక్క స్థానసదిశ అంటారు.

  మూలబిందువు O (0,0,0) పరంగా P (x,y,z) బిందువు యొక్క స్థానసదిశను $\bar{r}$ తో సూచిస్తాం.

  $\overline{OP}$ పరిమాణం, $|\overline{OP}| = |\bar{r}| = \sqrt{x^2 + y^2 + z^2}$

  గమనిక:- $\overline{AB} = \overline{OB} - \overline{OA}$ = B యొక్క స్థాన సదిశ−A యొక్క స్థానసదిశ

దిక్ కొసైన్లు, దిక్ నిష్పత్తులు:

P (x,y,z) బిందువు యొక్క స్థానసదిశ $\overline{OP} = \bar{r}$, X, Y, Z అక్షాలతో ధనాత్మక దిశ (అపసవ్యదిశ)లో వరుసగా α, β, γ కోణాలు చేస్తే, $\text{Cos}\alpha, \text{Cos}\beta, \text{Cos}\gamma$ లను సదిశ $\bar{r}$ యొక్క దిక్ కొసైన్లు అంటారు.

వీటిని వరుసగా l, m, n లతో సూచిస్తాం.

అనగా, $l = \text{Cos}\alpha$

$m = \text{Cos}\beta$

$n = \text{Cos}\gamma$

P బిందువు యొక్క నిరూపకాలు x,y,z లను (lr,mr,nr) గా కూడా వ్యక్తపరచవచ్చు. దిక్‌కొసైన్లు l,m,nలకు అనుపాతంలో ఉండే lr, mr,nr సంఖ్యలను, సదిశ $\bar{r}$ యొక్క 'దిక్ నిష్పత్తులు' అంటారు.

వీటిని వరుసగా a,b,c లతో సూచిస్తాం.

అనగా, $a = lr$

$b = mr$

$c = nr$

గమనిక:- $l^2 + m^2 + n^2 = 1$

యూనిట్ సదిశ: ఒక సదిశ పరిమాణం ఒక యూనిట్ అయితే, ఆ సదిశను 'యూనిట్ సదిశ' అంటారు. దీనిని $\bar{e}$తో సూచిస్తాం.

ఒక దత్త సదిశ $\bar{a}$ యొక్క దిశలో ఉండే యూనిట్ సదిశను $\hat{a}$ తో సూచిస్తూ, క్రింది విధంగా నిర్వచిస్తాం.

$$\hat{a} = \frac{\bar{a}}{|\bar{a}|}$$

'శూన్య సదిశ'ను $\bar{0}$ తో సూచిస్తాం. శూన్యసదిశ విషయంలో తొలి, తుది బిందువులు ఏకీభవిస్తాయి మరియు శూన్యసదిశ పరిమాణం అదిశ 0 అని గమనించాలి.

- **ఏకదిశ సదిశలు:** రెండు సదిశలు ఒకే దిశను కలిగి ఉంటే, వాటిని ఏకదిశ సదిశలు అని అంటారు.
- **వ్యతిరేక దిశ సదిశలు:** రెండు సదిశలు వ్యతిరేక దిశలను కలిగి ఉంటే, వాటిని వ్యతిరేకదిశ సదిశలు అని అంటారు.

గమనిక: $\bar{a}$ సదిశకు అభిముఖ దిశ (వ్యతిరేక దిశ)లో ఉండే యూనిట్ సదిశ = $\frac{-\bar{a}}{|\bar{a}|}$

- **సదిశకు ఋణసదిశ:-** $\bar{a}$ సదిశతో సమానమైన పరిమాణాన్ని కలిగి, $\bar{a}$ కి వ్యతిరేకదిశలో ఉండే సదిశను $\bar{a}$ యొక్క ఋణసదిశ అంటారు. దీనిని $-\bar{a}$ సూచిస్తాం.

  $\bar{a} = \overline{AB}$ అయితే, $-\bar{a} = \overline{BA}$ అవుతుంది.
- సరళరేఖ AB ని $\overline{AB}$ సదిశకు ఆధారం అంటాం. 

- **సరేఖీయ (సమాంతర) సదిశలు:** ఒకే ఆధారం లేదా సమాంతర ఆధారాలు గల సదిశలను సరేఖీయ సదిశలు (సమాంతర సదిశలు) అంటారు.

గమనిక: 1) $\bar{a}$, $\bar{b}$ లు సరేఖీయ (సమాంతర) సదిశలు $\Leftrightarrow \bar{a} = \lambda \bar{b}$

ఇందులో λ ఒక అదిశ.

2) A, B, C బిందువులు సరేఖీయ బిందువులు $\Leftrightarrow \overline{AB} = \lambda \overline{BC}$, ఇందులో λ ఒక అదిశ.

3) $a_1 i + a_2 j + a_3 k$ మరియు $b_1 i + b_2 j + b_3 k$ సదిశలు సరేఖీయాలు అయితే, $\frac{a_1}{b_1} = \frac{a_2}{b_2} = \frac{a_3}{b_3}$.

- **సతలీయ సదిశలు:** సదిశల ఆధార రేఖలు ఒకే తలంలో ఉన్నా లేదా ఒకే తలానికి సమాంతరంగా ఉన్నా, ఆ సదిశలను సతలీయ సదిశలు అంటారు.

గమనిక: 1) A, B, C, D సతలీయ బిందువులు $\Leftrightarrow \overline{AD} = x\overline{AB} + y\overline{AC}$, ఇందులో x, y లు అదిశలు.

2) $\overline{AB} = a_1 i + b_1 j + c_1 k$

$\overline{AC} = a_2 i + b_2 j + c_2 k$

$\overline{AD} = a_3 i + b_3 j + c_3 k$

$\overline{AB}, \overline{AC}, \overline{AD}$ లు సతలీయాలు $\Leftrightarrow$ A, B, C, D సతలీయ బిందువులు $\Leftrightarrow \begin{vmatrix} a_1 & b_1 & c_1 \\ a_2 & b_2 & c_2 \\ a_3 & b_3 & c_3 \end{vmatrix} = 0$

- సతలీయ సదిశలు కాని వాటిని అతలీయ సదిశలు అంటారు.
- **సదిశా సంకలన త్రిభుజ న్యాయం:** ΔABCలో $\overline{AB}$, $\overline{BC}$ సదిశల సంకలనం (ఫలిత సదిశ) $\overline{AC}$ అవుతుంది. అనగా,

  $\overline{AC} = \overline{AB} + \overline{BC}$

  దీనినే సదిశా సంకలన త్రిభుజ న్యాయం అంటారు.



- **సదిశా సంకలన సమాంతర చతుర్భుజ న్యాయం:**

  పరిమాణం, దిశలలో ఒక సమాంతర చతుర్భుజం రెండు ఆసన్న భుజాలను $\bar{a}$, $\bar{b}$ సదిశలు సూచిస్తే, వాటి మొత్తం $\bar{a}+\bar{b}$ ని, పరిమాణం, దిశలో ఆ రెండు సదిశల ఉమ్మడి బిందువు గుండా పోయే సమాంతర చతుర్భుజ కర్ణంతో సూచించవచ్చు. దీనినే సదిశా సంకలన సమాంతర చతుర్భుజ న్యాయం అంటారు.



- **సదిశ సంకలన ధర్మాలు:**

(i) $\bar{a}+\bar{b} = \bar{b}+\bar{a}$ (వినిమయ ధర్మం)

(ii) $\bar{a}+\left(\bar{b}+\bar{c}\right)=\left(\bar{a}+\bar{b}\right)+\bar{c}$ (సాహచర్య ధర్మం)

(iii) $\bar{a}+\bar{0}=\bar{0}+\bar{a}=\bar{a}$ (తత్సమ ధర్మం)

ఇక్కడ శూన్య సదిశ $\bar{0}$ ని, సదిశా సంకలనానికి 'సంకలన తత్సమం' అంటారు.

- $\bar{a}, \bar{b}$ లు రెండు సదిశలైతే,

(i) $\left|\bar{a}+\bar{b}\right| \le \left|\bar{a}\right|+\left|\bar{b}\right|$

(ii) $\left|\left|\bar{a}\right|-\left|\bar{b}\right|\right| \le \left|\bar{a}-\bar{b}\right|$

గమనిక: $\bar{a}$, $\bar{b}$ లు ఏకదిశా సదిశలు అయినప్పుడు మాత్రమే సమానత వర్తిస్తుంది.

- $\bar{a}$, $\bar{b}$ లు స్థానసదిశలుగా గల బిందువులు A, B అయి, $\overline{AB}$ రేఖాఖండాన్ని P బిందువు $m : n$ నిష్పత్తిలో విభజిస్తే P యొక్క స్థానసదిశ $\dfrac{m\bar{b}+n\bar{a}}{m+n}$ అవుతుంది.
- **సదిశల రుజు సంయోగం:** $\overline{a_1}, \overline{a_2}, \overline{a_3} \,.......\, \overline{a_n}$ లు సదిశలు, $x_1, x_2, x_3 \,.....\,, x_n$ అదిశలు అనుకుందాం. అప్పుడు, సదిశ $x_1\overline{a_1} + x_2\overline{a_2} + x_3\overline{a_3} + ... + x_n\overline{a_n}$ ను $\overline{a_1}, \overline{a_2}, \overline{a_3} \,.......,\, \overline{a_n}$ సదిశల రుజుసంయోగం అంటారు.
- $A\left(\bar{a}\right)$ బిందువు గుండా పోతూ $\bar{b}$కు సమాంతరంగా ఉండే రేఖ సదిశా సమీకరణం,

  $\bar{r} = \bar{a} + t\bar{b}, \quad t \in R$

- $A(\bar{a})$, $B(\bar{b})$ బిందువుల గుండా పోయే రేఖ సదిశా సమీకరణం,

  $\bar{r} = (1\text{-}t)\bar{a} + t\bar{b}$, $t \in R$

- $A(\bar{a})$ బిందువు గుండా పోతూ, $\bar{b}, \bar{c}$ సదిశలకు సమాంతరంగా ఉండే తలం సదిశా సమీకరణం,

  $\bar{r} = \bar{a} + t\bar{b} + s\bar{c}$, $t, s \in R$

- $A(\bar{a})$, $B(\bar{b})$ బిందువు గుండా పోతూ, $\bar{c}$ సదిశలకు సమాంతరంగా ఉండే తలం సదిశా సమీకరణం,

  $\bar{r} = (1\text{-}t)\,\bar{a} + t\bar{b} + s\bar{c}$, $t, s \in R$

- $A(\bar{a})$, $B(\bar{b})$, $C(\bar{c})$ బిందువుల గుండా పోయే తలం సదిశా సమీకరణం,

  $\bar{r} = (1\text{-}t\text{-}s)\,\bar{a} + t\bar{b} + s\bar{c}$, $t, s \in R$

VERY SHORT ANSWER TYPE QUESTIONS

1) సదిశ $\bar{a} = 2i + 3j + k$ దిశలో యూనిట్ సదిశను కనుక్కోండి.

సాధన: $\bar{a} = 2i + 3j + k$

$$|\bar{a}| = \sqrt{2^2 + 3^2 + 1^2} = \sqrt{4+9+1} = \sqrt{14}$$

$\therefore$ సదిశ $\bar{a}$ దిశలో యూనిట్ సదిశ, $\hat{a} = \dfrac{\bar{a}}{|\bar{a}|} = \dfrac{2i+3j+k}{\sqrt{14}}$

$$\Rightarrow \hat{a} = \frac{2}{\sqrt{14}}i + \frac{3}{\sqrt{14}}j + \frac{1}{\sqrt{14}}k$$

2) $\bar{a} = i + 2j + 3k$, $\bar{b} = 3i + j$ అనుకోండి. $\bar{a} + \bar{b}$ దిశలో యూనిట్ సదిశను కనుక్కోండి.

సాధన: $\bar{a} = i + 2j + 3k$

$\bar{b} = 3i + j$

$\bar{a} + \bar{b} = i + 2j + 3k + 3i + j$

$\therefore \bar{a} + \bar{b} = 4i + 3j + 3k$

$$|\bar{a} + \bar{b}| = \sqrt{4^2 + 3^2 + 3^2} = \sqrt{16+9+9} = \sqrt{34}$$

$\therefore$ $|\bar{a} + \bar{b}|$ దిశలో యూనిట్ సదిశ = $\dfrac{\bar{a} + \bar{b}}{|\bar{a} + \bar{b}|} = \dfrac{4i+3j+3k}{\sqrt{34}}$

$$= \frac{1}{\sqrt{34}}(4i+3j+3k)$$

3) $\bar{a} = 2i + 2j - 5k$, $\bar{b} = 2i + j + 3k$ సదిశల సంకలన దిశలోని యూనిట్ సదిశను కనుక్కోండి.

సాధన: $\bar{a} = 2i + 2j - 5k$, $\bar{b} = 2i + j + 3k$

దత్త సదిశల మొత్తం, $\bar{a}+\bar{b} = 2i + 2j - 5k + 2i + j + 3k$

$\bar{a}+\bar{b} = 4i + 3j - 2k$

$|\bar{a}+\bar{b}| = \sqrt{4^2+3^2+(-2)^2} = \sqrt{16+9+4} = \sqrt{29}$

$\bar{a}, \bar{b}$ సదిశల సంకలన దిశలోని యూనిట్ సదిశ = $\dfrac{\bar{a}+\bar{b}}{|\bar{a}+\bar{b}|} = \dfrac{4i+3j-2k}{\sqrt{29}}$

4) $\bar{a}=2i+4j-5k$, $\bar{b}=i+j+k$, $\bar{c}=j+2k$ **అయితే,** $\bar{a}+\bar{b}+\bar{c}$ **సదిశకు అభిముఖ దిశలో యూనిట్ సదిశను కనుక్కోండి.**

సాధన: $\bar{a}=2i+4j-5k$

$\bar{b}=i+j+k$

$\bar{c}=j+2k$

$\bar{a}+\bar{b}+\bar{c} = (2i + 4j - 5k) + (i + j + k) + (j + 2k)$

$\bar{a}+\bar{b}+\bar{c} = 3i + 6j - 2k$

$|\bar{a}+\bar{b}+\bar{c}| = \sqrt{3^2+6^2+(-2)^2} = \sqrt{9+36+4} = \sqrt{49} = 7$

$\therefore$ $\bar{a}+\bar{b}+\bar{c}$ సదిశకు అభిముఖదిశ (వ్యతిరేకదిశ)లో ఉండే యూనిట్ సదిశ

$= -\dfrac{(\bar{a}+\bar{b}+\bar{c})}{|\bar{a}+\bar{b}+\bar{c}|}$

$= -\dfrac{(3i + 6j - 2k)}{7}$

5) **A, B, C బిందువుల స్థాన సదిశలు వరుసగా $-2i + j - k$, $-4i + 2j + 2k$, $6i - 3j - 13k$ అవుతూ, $\overline{AB} = \lambda\overline{AC}$ అయితే, λ విలువను కనుక్కోండి.**

సాధన: 'O' ను మూలబిందువు అనుకుందాం.

అప్పుడు, $\overline{OA} = -2i + j - k$

$\overline{OB} = -4i + 2j + 2k$

$\overline{OC} = 6i - 3j - 13k$

$\therefore \overline{AB} = \overline{OB} - \overline{OA} = (-4i + 2j + 2k) - (-2i + j - k)$

$= -4i + 2j + 2k + 2i - j + k$

$\therefore \overline{AB} = -2i + j + 3k$

$\therefore \overline{AC} = \overline{OC} - \overline{OA} = (6i - 3j - 13k) - (-2i + j - k)$

$= 6i - 3j - 13k + 2i - j + k$

$= 8i - 4j - 12k$

$\overline{AC} = -4(-2i + j + 3k)$

$\overline{AC} = -4.\ \overline{AB}$ $\left[\because \overline{AB} = -2i + j + 3k\right]$

$\Rightarrow$ $-4\,\overline{AB} = \overline{AC}$

$\overline{AB} = -\frac{1}{4}\,\overline{AC}$

$\therefore\ \overline{AB} = \lambda\ \overline{AC}$ తో పై సమీకరణాన్ని పోల్చగా, $\lambda = -\frac{1}{4}$

6) $\overline{OA} = i + j + k$, $\overline{AB} = 3i - 2j + k$, $\overline{BC} = i + 2j - 2k$, $\overline{CD} = 2i + j + 3k$ **అయితే** $\overline{OD}$ **సదిశను కనుక్కోండి.**

సాధన: $\overline{OA} = i + j + k$

$\overline{AB} = 3i - 2j + k$

$\overline{BC} = i + 2j - 2k$

$\overline{CD} = 2i + j + 3k$

$\overline{OA} + \overline{AB} + \overline{BC} + \overline{CD} = \overline{OD}$ కావున,

$\overline{OD} = \overline{OA} + \overline{AB} + \overline{BC} + \overline{CD}$

$= (i + j + k) + (3i - 2j + k) + (i + 2j - 2k) + (2i + j + 3k)$

$\therefore\ \overline{OD} = 7i + 2j + 3k$

7) **సదిశ** $\bar{a} = i + j - 2k$ **యొక్క దిక్ నిష్పత్తులను రాసి, తద్వారా దాని దిక్ కొసైన్లను గణన చేయండి.**

సాధన: $\bar{r} = \bar{a} = i + j - 2k$ అనుకొనుము

సదిశ $\bar{r} = xi + yj + zk$ యొక్క దిక్ నిష్పత్తులు a, b, c

వరుసగా x, y, z అవుతాయి కావున, దత్త సదిశకి దిక్ నిష్పత్తులు, $a = 1$, $b = 1$, $c = -2$ అవుతాయి.

దత్త సదిశకు l, m, n దిక్ కొసైన్లు అయితే,

$|\bar{r}| = \sqrt{1^2 + 1^2 + (-2)^2} = \sqrt{1+1+4} = \sqrt{6}$ కావున,

$$l = \frac{a}{|\bar{r}|} = \frac{1}{\sqrt{6}}$$

$$m = \frac{b}{|\bar{r}|} = \frac{1}{\sqrt{6}}$$

$$n = \frac{c}{|\bar{r}|} = \frac{-2}{\sqrt{6}}$$

$\therefore$ దత్త సదిశ దిక్ కొసైన్లు $\left(\frac{1}{\sqrt{6}}, \frac{1}{\sqrt{6}}, \frac{-2}{\sqrt{6}}\right)$

8) సదిశలు $-3i + 4j + \lambda k$, $\mu i + 8j + 6k$ సరేఖీయాలైతే λ, μ లను కనుక్కోండి

సాధన: సదిశలు $-3i + 4j + \lambda k$, $\mu i + 8j + 6k$ లు సరేఖీయాలు కావున

$$\frac{-3}{\mu} = \frac{4}{8} = \frac{\lambda}{6}$$

$$\Rightarrow \quad \frac{-3}{\mu} = \frac{1}{2} = \frac{\lambda}{6}$$

$$\Rightarrow \quad \frac{-3}{\mu} = \frac{1}{2} \text{ మరియు } \frac{1}{2} = \frac{\lambda}{6}$$

$$\Rightarrow \quad \mu = 2(-3) \qquad 2\lambda = 6(1)$$

$$\Rightarrow \quad \mu = -6 \qquad \lambda = \frac{6}{2} = 3$$

$\therefore$ $\lambda = 3$ మరియు $\mu = -6$

9) $2i + 3j + k$ బిందువు గుండా పోతూ, $4i - 2j + 3k$ సదిశకు సమాంతరంగా ఉండే రేఖ సదిశా సమీకరణం కనుక్కోండి.

సాధన: $\bar{a} = 2i + 3j + k$

$\bar{b} = 4i - 2j + 3k$ అనుకొనుము

$\bar{a}$ బిందువు గుండా పోతూ $\bar{b}$ కు సమాంతరంగా ఉండే రేఖ సదిశా సమీకరణం,

$\bar{r} = \bar{a} + t\bar{b}$, $t \in R$

$\bar{r} = (2i + 3j + k) + t(4i - 2j + 3k)$

$\Rightarrow \quad \bar{r} = (2 + 4t)i + (3-2t)j + (1+3t)k$

10) OABC సమాంతర చతుర్భుజంలో, $\overline{OA} = \bar{a}$, $\overline{OC} = \bar{c}$ అయితే $\overline{BC}$ రేఖ సదిశా సమీకరణాన్ని కనుక్కోండి.

సాధన: OABC సమాంతర చతుర్భుజంలో,



$\overline{OA} = \bar{a}$

$\overline{OC} = \bar{c} \Rightarrow \overline{AB} = \bar{c}$

$\Rightarrow \quad \overline{OB} - \overline{OA} = \bar{c}$

$\Rightarrow \quad \overline{OB} = \bar{c} + \overline{OA}$

$\Rightarrow \quad \overline{OB} = \bar{c} + \bar{a}$

$\therefore \overline{OB} = \bar{a} + \bar{c}$

$\therefore$ $\overline{BC}$ రేఖ సదిశా సమీకరణం, $\bar{r} = (1\text{-}t)\bar{c} + t(\bar{a} + \bar{c})$, $t \in R$

$\Rightarrow \quad \bar{r} = (1\text{-}t\text{+}t)\bar{c} + t\,\bar{a}$

$\Rightarrow \quad \bar{r} = \bar{c} + t\,\bar{a}$

11) 2i + j + 3k, –4i + 3j – k బిందువులను కలిపే రేఖ సదిశా సమీకరణాన్ని కనుక్కోండి.

సాధన: $\bar{a} = 2i + j + 3k$

$\bar{b} = -4i + 3j - k$ అనుకొనుము.

$\bar{a}, \bar{b}$ బిందువుల గుండాపోయే రేఖ సదిశా సమీకరణం,

$\bar{r} = (1-t)\bar{a} + t\bar{b},\ t \in R$

$\Rightarrow \quad \bar{r} = (1 - t)(2i + j + 3k) + t(-4i + 3j - k)$

$\Rightarrow \quad \bar{r} = (2 - 2t - 4t)i + (1 - t + 3t)j + (3 - 3t - t)k$

$\Rightarrow \quad \bar{r} = (2 - 6t)i + (1 + 2t)j + (3 - 4t)k$

$\Rightarrow \quad \bar{r} = 2(1 - 3t)i + (1 + 2t)j + 3(3 - 4t)k$

12) i – 2j + 5k, –5j – k, –3i + 5j బిందువుల గుండా పోయే తలం సదిశా సమీకరణాన్ని కనుక్కోండి.

సాధన: $\bar{a} = i - 2j + 5k$

$\bar{b} = -5j - k$

$\bar{c} = -3i + 5j$ అనుకొనుము

$\bar{a}, \bar{b}, \bar{c}$ బిందువుల గుండా పోయే తలం సదిశా సమీకరణం,

$\bar{r} = (1-t-s)\bar{a} + t\bar{b} + s\bar{c},\ t, s \in R$

$\Rightarrow \quad \bar{r} = (1 - t - s)(i - 2j + 5k) + t(-5j - k) + s(-3i + 5j)$

13) (0, 0, 0), (0, 5, 0), (2, 0, 1) బిందువుల గుండా పోయే తలం సదిశా సమీకరణాన్ని కనుక్కోండి.

సాధన: $\bar{a} = 0.i + 0.j + 0.k = \bar{0}$

$\bar{b} = 0.i + 5j + 0.k = 5j$

$\bar{c} = 2.i + 0.j + 1.k = 2i + k$

$\bar{a}, \bar{b}, \bar{c}$ బిందువుల గుండా పోయే తలం సదిశా సమీకరణం,

$\bar{r} = (1-t-s)\bar{a} + t\bar{b} + s\bar{c},\ t, s \in R$

$\Rightarrow \quad \bar{r} = (1 - t - s)\ \bar{0} + t(5j) + s(2i + k)$

$\Rightarrow \quad \bar{r} = (5t)j + s(2i + k)$

SHORT ANSWER TYPE QUESTIONS

1) A(2i – j + k), B(i – 3j – 5k), C(3i – 4j – 4k) బిందువులు ఒక లంబకోణ త్రిభుజం శీర్షాలని చూపండి.

సాధన: $\bar{O}$ మూలబిందువు అయితే,

$\overline{OA} = 2i - j + k$

$\overline{OB} = i - 3j - 5k$

$\overline{OC} = 3i - 4j - 4k$

$\therefore \overline{AB} = \overline{OB} - \overline{OA} = (i - 3j - 5k) - (2i - j + k)$
$= (1-2)i + (-3+1)j + (-5-1)k$

$\overline{AB} = -i - 2j - 6k$

$\Rightarrow \quad |\overline{AB}| = \sqrt{(-1)^2 + (-2)^2 + (-6)^2} = \sqrt{1+4+36} = \sqrt{41}$

$\overline{BC} = \overline{OC} - \overline{OB} = (3i - 4j - 4k) - (i - 3j - 5k)$

$\overline{BC} = (3 - 1)i + (-4 + 3)j + (-4 + 5)k = 2i - j + k$

$|\overline{BC}| = \sqrt{2^2 + (-1)^2 + 1^2} = \sqrt{4+1+1} = \sqrt{6}$

$\overline{CA} = \overline{OA} - \overline{OC} = (2i - j + k) - (3i - 4j - 4k)$

$\overline{CA} = (2 - 3)i + (-1 + 4)j + (1 + 4)k = -i + 3j + 5k$

$|\overline{CA}| = \sqrt{(-1)^2 + 3^2 + 5^2} = \sqrt{1+9+25} = \sqrt{35}$

$|\overline{AB}|^2 = (\sqrt{41})^2 = (\sqrt{6})^2 + (\sqrt{35})^2$

$\Rightarrow \quad |\overline{AB}|^2 = |\overline{BC}|^2 + |\overline{CA}|^2$

$\Rightarrow$ A, B, C బిందువులు లంబకోణ త్రిభుజ శీర్షాలు

2) 3i + 5j + 2k, 2i – 3j – 5k, –5i – 2j + 3k సదిశలతో ఏర్పడే త్రిభుజం, సమబాహు త్రిభుజం అవుతుందా?

సాధన: ΔABC లో $\overline{AB} = 3i + 5j + 2k$

$\overline{BC} = 2i - 3j - 5k$

$\overline{CA} = -5i - 2j + 3k$ అనుకొనుము

$|\overline{AB}| = \sqrt{3^2 + 5^2 + 2^2} = \sqrt{9+25+4} = \sqrt{38}$

$|\overline{BC}| = \sqrt{2^2 + (-3)^2 + (-5)^2} = \sqrt{4+9+25} = \sqrt{38}$

$|\overline{CA}| = \sqrt{(-5)^2 + (-2)^2 + 3^2} = \sqrt{25+4+9} = \sqrt{38}$

$\therefore \ |\overline{AB}| = |\overline{BC}| = |\overline{CA}|$ కావున, ΔABC సమబాహు త్రిభుజం అవుతుంది.

3) ABCDEF క్రమ షడ్భుజి కేంద్రం O అయితే

AB + AC + AD + AE = 3 AD = 6 AO అని చూపండి.



సాధన: పటం నుండి, AB + AC + AD + AE + AF

= (AB + AE) + AD + (AC + AF)

$= (AE + ED) + AD + (AC + CD)$

$(\because AB = ED, AF = CD)$ (పటం నుండి)

$= AD + AD + AD = 3\,AD$

$= 6\,AO$ ($\because$ O కేంద్రం, $OD = AO$)

4) $\bar{a}, \bar{b}, \bar{c}$ **లు అతలీయ సదిశలైతే ఈ క్రింది నాలుగు బిందువులు సతలీయాలని చూపండి.**

(i) $-\bar{a} + 4\bar{b} - 3\bar{c}$, $3\bar{a} + 2\bar{b} - 5\bar{c}$, $-3\bar{a} + 8\bar{b} - 5\bar{c}$, $-3\bar{a} + 2\bar{b} + \bar{c}$

(ii) $6\bar{a} + 2\bar{b} - \bar{c}$, $2\bar{a} - \bar{b} + 3\bar{c}$, $-\bar{a} + 2\bar{b} - 4\bar{c}$, $-12\bar{a} - \bar{b} - 3\bar{c}$

సాధన: "O" ను మూలబిందువు అనుకుందాం. A, B, C, D బిందువుల స్థానసదిశలు వరుసగా,

$\overline{OA} = -\bar{a} + 4\bar{b} - 3\bar{c}$

$\overline{OB} = 3\bar{a} + 2\bar{b} - 5\bar{c}$

$\overline{OC} = -3\bar{a} + 8\bar{b} - 5\bar{c}$

$\overline{OD} = -3\bar{a} + 2\bar{b} + \bar{c}$ అనుకుందాం.

$\overline{AB} = \overline{OB} - \overline{OA} = (3\bar{a} + 2\bar{b} - 5\bar{c}) - (-\bar{a} + 4\bar{b} - 3\bar{c}) = 4\bar{a} - 2\bar{b} - 2\bar{c}$

$\overline{AC} = \overline{OC} - \overline{OA} = (-3\bar{a} + 8\bar{b} - 5\bar{c}) - (-\bar{a} + 4\bar{b} - 3\bar{c}) = -2\bar{a} + 4\bar{b} - 2\bar{c}$

$\overline{AD} = \overline{OD} - \overline{OA} = (-3\bar{a} + 2\bar{b} + \bar{c}) - (-\bar{a} + 4\bar{b} - 3\bar{c}) = -2\bar{a} - 2\bar{b} + 4\bar{c}$

A, B, C, D బిందువులు సతలీయాలు $\Leftrightarrow \begin{vmatrix} 4 & -2 & -2 \\ -2 & 4 & -2 \\ -2 & -2 & 4 \end{vmatrix} = 0$

$$\begin{vmatrix} 4 & -2 & -2 \\ -2 & 4 & -2 \\ -2 & -2 & 4 \end{vmatrix} = 4(16-4) + 2(-8-4) - 2(4+8)$$

$= 4(12) + 2(-12) - 2(12)$

$= 48 - 24 - 24$

$= 0$

$\Rightarrow$ A, B, C, D బిందువులు సతలీయాలు

రెండవ పద్ధతి:-

A, B, C, D బిందువులు సతలీయాలు $\Leftrightarrow \overline{AB}, \overline{AC}, \overline{AD}$ లు సతలీయాలు

$\Leftrightarrow \overline{AB} = x\overline{AC} + y\overline{AD}$

ఇందులో x, y లు అదిశలు

$\Rightarrow \quad 4\bar{a} - 2\bar{b} - 2\bar{c} = x(-2\bar{a} + 4\bar{b} - 2\bar{c}) + y(-2\bar{a} - 2\bar{b} + 4\bar{c})$

$\Rightarrow \quad 4\bar{a} - 2\bar{b} - 2\bar{c} + 2\bar{a}x - 4\bar{b}x + 2\bar{c}x + 2\bar{a}y + 2\bar{b}y - 4\bar{c}y = 0$

$\Rightarrow \quad (4+2x+2y)\bar{a} + (-2-4x+2y)\bar{b} + (-2+2x-4y)\bar{c} = 0$

$\bar{a}, \bar{b}, \bar{c}$ లు అతలీయ సదిశలు కావున,

$4 + 2x + 2y = 0$ ....(1)

$-2 - 4x + 2y = 0$ ....(2)

$-2 + 2x - 4y = 0$ ....(3)

(1), (2) లను సాధించగా,

$$\begin{array}{r} 2x + 2y + 4 = 0 \\ -4x + 2y - 2 = 0 \\ + \quad - \quad\quad + \\ \hline 6x \quad\quad + 6 = 0 \end{array}$$

$x = -6/6 = -1$

$x = -1$ ను (1) వ సమీకరణంలో ప్రతిక్షేపించగా,

$4 + 2(-1) + 2y = 0$

$4 - 2 + 2y = 0$

$2 + 2y = 0$

$2y = -2$

$y = -2/2 = -1$

$x = -1, y = -1$ లను (3) వ సమీకరణంలో ప్రతిక్షేపించగా,

$-2 + 2(-1) - 4(-1) = -2-2+4=-4+4= 0$

$\therefore \overline{AB}, \overline{AC}, \overline{AD}$ లు సతలీయాలు

$\Rightarrow$ A, B, C, D బిందువులు సతలీయాలు

$\therefore$ దత్త బిందువులు సతలీయాలు

(ii) "O"ను మూలబిందువు అనుకుందాం. A, B, C, D బిందువుల స్థానసదిశలు వరుసగా,

$\overline{OA} = 6\bar{a} + 2\bar{b} - \bar{c}$

$\overline{OB} = 2\bar{a} - \bar{b} + 3\bar{c}$

$\overline{OC} = -\bar{a} + 2\bar{b} - 4\bar{c}$

$\overline{OD} = -12\bar{a} - \bar{b} - 3\bar{c}$ అనుకుందాం.

$\overline{AB} = \overline{OB} - \overline{OA} = (2\bar{a} - \bar{b} + 3\bar{c}) - (6\bar{a} + 2\bar{b} - \bar{c}) = -4\bar{a} - 3\bar{b} + 4\bar{c}$

$\overline{AC} = \overline{OC} - \overline{OA} = (-\bar{a} + 2\bar{b} - 4\bar{c}) - (6\bar{a} + 2\bar{b} - \bar{c}) = -7\bar{a} - 3\bar{c}$

$\overline{AD} = \overline{OD} - \overline{OA} = (-12\bar{a} - \bar{b} - 3\bar{c}) - (6\bar{a} + 2\bar{b} - \bar{c}) = -18\bar{a} - 3\bar{b} - 2\bar{c}$

A, B, C, D బిందువులు సతలీయాలు $\Leftrightarrow \begin{vmatrix} -4 & -3 & 4 \\ -7 & 0 & -3 \\ -18 & -3 & -2 \end{vmatrix} = 0$

$$\begin{vmatrix} -4 & -3 & 4 \\ -7 & 0 & -3 \\ -18 & -3 & -2 \end{vmatrix} = -4(0-9)+3(14-54)+4(21-0)$$

$= 36 + 3(-40) + 4(21)$
$= 36 - 120 + 84$
$= 120 - 120$
$= 0$

$\Rightarrow$ A, B, C, D బిందువులు సతలీయాలు

5) i, j, k లు ధన నిరూపకాక్షాల వెంబడి యూనిట్ సదిశలైతే, 4i + 5j + k, –j–k, 3i +9 j + 4k, –4i + 4j + 4k అనే నాలుగు బిందువులు సతలీయాలని చూపండి.

సాధన: "O"ను మూలబిందువు అని, దత్త బిందువులను A, B, C, D అని అనుకుందాం. అప్పుడు,

$\overline{OA} = 4i + 5j + k$

$\overline{OB} = -j - k$

$\overline{OC} = 3i + 9j + 4k$

$\overline{OD} = -4i + 4j + 4k$

$\overline{AB} = \overline{OB} - \overline{OA} = (-j - k) - (4i + 5j + k) = -4i - 6j - 2k$

$\overline{AC} = \overline{OC} - \overline{OA} = (3i + 9j + 4k) - (4i + 5j + k) = -i + 4j + 3k$

$\overline{AD} = \overline{OD} - \overline{OA} = (-4i + 4j + 4k) - (4i + 5j + k) = -8i - j + 3k$

A, B, C, D బిందువులు సతలీయాలు $\Leftrightarrow \begin{vmatrix} -4 & -6 & -2 \\ -1 & 4 & 3 \\ -8 & -1 & 3 \end{vmatrix} = 0$

$$\because \begin{vmatrix} -4 & -6 & -2 \\ -1 & 4 & 3 \\ -8 & -1 & 3 \end{vmatrix} = -4(12+3)+6(-3+24)-2(1+32)$$

$= -4(15) + 6(21) - 2(33)$

$= -60 + 126 - 66$

$= - 126 + 126$

$= 0$

$\Rightarrow$ A, B, C, D బిందువులు సతలీయాలు

6) $\bar{a}, \bar{b}, \bar{c}$ **లు అతలీయ సదిశలైతే ఈ కింద ఇచ్చిన స్థాన సదిశల బిందువుల సరేఖీయతను పరీక్షించండి.**

(i) $\bar{a} - 2\bar{b} + 3\bar{c},\ 2\bar{a} + 3\bar{b} - 4\bar{c},\ -7\bar{b} + 10\bar{c}$

(ii) $3\bar{a} - 4\bar{b} + 3\bar{c}$, $-4\bar{a} + 5\bar{b} - 6\bar{c}$, $4\bar{a} - 7\bar{b} + 6\bar{c}$

సాధన: (i) 'O' ను మూలబిందువు అని, A,B, C లు దత్త బిందువులు అని అనుకుందాం.

$\overline{OA} = \bar{a} - 2\bar{b} + 3\bar{c}$

$\overline{OB} = 2\bar{a} + 3\bar{b} - 4\bar{c}$

$\overline{OC} = -7\bar{b} + 10\bar{c}$

$\overline{AB} = \overline{OB} - \overline{OA} = (2\bar{a} + 3\bar{b} - 4\bar{c}) - (\bar{a} - 2\bar{b} + 3\bar{c}) = \bar{a} + 5\bar{b} - 7\bar{c}$ ......(1)

$\overline{BC} = \overline{OC} - \overline{OB} = (-7\bar{b} + 10\bar{c}) - (2\bar{a} + 3\bar{b} - 4\bar{c}) = -2\bar{a} - 10\bar{b} + 14\bar{c}$

$\overline{BC} = -2(\bar{a} + 5\bar{b} - 7\bar{c})$

$\overline{BC} = -2\ \overline{AB}$ [$\because$ from (1)]

$\Rightarrow$ $\overline{BC} = 2\ \overline{BA}$

$\Rightarrow$ A, B, C లు సరేఖీయాలు

(ii) 'O' ను మూలబిందువు అని, A,B, C లు దత్త బిందువులు అని అనుకుందాం.

$\overline{OA} = 3\bar{a} - 4\bar{b} + 3\bar{c}$

$\overline{OB} = -4\bar{a} + 5\bar{b} - 6\bar{c}$

$\overline{OC} = 4\bar{a} - 7\bar{b} + 6\bar{c}$

$\overline{AB} = \overline{OB} - \overline{OA} = (-4\bar{a} + 5\bar{b} - 6\bar{c}) - (3\bar{a} - 4\bar{b} + 3\bar{c}) = -7\bar{a} + 9\bar{b} - 9\bar{c}$

$\overline{BC} = \overline{OC} - \overline{OB} = (4\bar{a} - 7\bar{b} + 6\bar{c}) - (-4\bar{a} + 5\bar{b} - 6\bar{c}) = 8\bar{a} - 12\bar{b} + 12\bar{c}$

$\overline{AB} \neq \lambda\ \overline{BC}$ కావున, (λ ఒక అదిశ)

A,B, C బిందువులు సరేఖీయాలు కావు

7) 3i–2j–k, 2i+3j–4k,–i+j+2k, 4i+5j+λk సదిశలు స్థానసదిశలుగా గల బిందువులు సతలీయాలైతే λ విలువ $\dfrac{-146}{17}$ అని చూపండి.

సాధన: 'O" ను మూలబిందువు అని, ఇచ్చిన బిందువులను A,B,C,D అని అనుకుందాం.

$\overline{OA} = 3i - 2j - k$

$\overline{OB} = 2i + 3j - 4k$

$\overline{OC} = -i + j + 2k$

$\overline{OD} = 4i + 5j + \lambda k$ అనుకుందాం.

$\Rightarrow$ $\overline{AB} = \overline{OB} - \overline{OA} = (2i + 3j - 4k) - (3i - 2j - k) = -i + 5j - 3k$

$\overline{AC} = \overline{OC} - \overline{OA} = (-i + j + 2k) - (3i - 2j - k) = -4i + 3j + 3k$

$\overline{AD} = \overline{OD} - \overline{OA} = (4i + 5j + \lambda k) - (3i - 2j - k) = i + 7j + (\lambda + 1)k$

A, B, C, D బిందువులు సతలీయాలు $\Leftrightarrow \begin{vmatrix} -1 & 5 & -3 \\ -4 & 3 & 3 \\ 1 & 7 & \lambda+1 \end{vmatrix} = 0$

$-1[3(\lambda+1) - 21] - 5[-4(\lambda+1) - 3] - 3[-28-3] = 0$

$-1(3\lambda+3-21) - 5(-4\lambda-4-3) - 3(-31) = 0$

$-1(3\lambda-18) - 5(-4\lambda-7) + 93 = 0$

$-3\lambda + 18 + 20\lambda + 35 + 93 = 0$

$17\lambda + 146 = 0$

$17\lambda = -146$

$\therefore \lambda = -\dfrac{146}{17}$

8) 2i + 4j + 2k, 2i + 3j + 5k బిందువుల గుండా పోతూ, సదిశ 3i – 2j + k కు సమాంతరంగా ఉండే తలం సదిశా సమీకరణం కనుక్కొని, 2i + j + 3k, 4i – 2j + 3k బిందువులను కలిపే రేఖను ఈ తలం ఖండించే బిందువును కూడా కనుక్కోండి.

సాధన: $\bar{a} = 2i + 4j + 2k$

$\bar{b} = 2i + 3j + 5k$

$\bar{c} = 3i - 2j + k$ అనుకొనుము.

$\therefore \bar{a}, \bar{b}$ బిందువుల గుండా పోతూ, సదిశ $\bar{c}$ కు సమాంతరంగా ఉండే తలం

సదిశా సమీకరణం, $\bar{r} = (1-t)\bar{a} + t\bar{b} + s\bar{c}, \quad t, s \in R$

$\bar{r} = (1-t)(2i + 4j + 2k) + t(2i + 3j + 5k) + s(3i - 2j + k)$

$\bar{r} = (2 - 2t + 2t + 3s)i + (4 - 4t + 3t - 2s)j + (2 - 2t + 5t + s)k$

$\bar{r} = (2 + 3s)i + (4 - t - 2s)j + (2 + 3t + s)k$ .... (1)

$\bar{p} = 2i + j + 3k$

$\bar{q} = 4i - 2j + 3k$ అనుకొనుము.

$\bar{p}, \bar{q}$ బిందువుల గుండా పోయే రేఖ సదిశా సమీకరణం,

$\bar{r} = (1-x)\bar{p} + x\bar{q}, \quad x \in R$

$\bar{r} = (1-x)(2i + j + 3k) + x(4i - 2j + 3k)$

$\bar{r} = (2 - 2x + 4x)i + (1 - x - 2x)j + (3 - 3x + 3x)k$

$\bar{r} = (2 + 2x)i + (1 - 3x)j + 3k$ ....(2)

(1), (2) లలో i, j, k అనురూప గుణకాలను సమానం చేస్తే,

$2 + 3s = 2 + 2x \Rightarrow 2x - 3s = 0.$ ....(3)

$4 - t - 2s = 1 - 3x \Rightarrow 3x - 2s - t = -3$ ....(4)

$2 + 3t + s = 3 \Rightarrow s + 3t = 1$

$\Rightarrow 3t = 1 - s \Rightarrow t = \frac{1 - s}{3}$

't' విలువను (4)లో ప్రతిక్షేపించగా,

$3x - 2s - \left(\frac{1 - s}{3}\right) = -3$

$9x - 6s - 1 + s = -9$

$\Rightarrow 9x - 5s = -8$ ....(5)

(3), (5) లను సాధించగా,

$(2x - 3s = 0) \times 5 \Rightarrow 10x - 15s = 0$

$(9x - 5s = -8) \times -3 \Rightarrow -27x + 15s = 24$

$-17x = 24$

$x = \frac{-24}{17}$

$x = \frac{-24}{17}$ ను (2)లో ప్రతిక్షేపించగా,

$\bar{r} = \left(2 + 2\left(\frac{-24}{17}\right)\right)i + \left(1 - 3\left(\frac{-24}{17}\right)\right)j + 3k$

$\bar{r} = \left(2 - \frac{48}{17}\right)i + \left(1 + \frac{72}{17}\right)j + 3k$

$\bar{r} = \left(\frac{34 - 48}{17}\right)i + \left(\frac{17 + 72}{17}\right)j + 3k$

$\Rightarrow \bar{r} = \frac{-14}{17}i + \frac{89}{17}j + 3k$

$\therefore$ తలం, రేఖను ఖండించే బిందువు = $\left(\frac{-14}{17}, \frac{89}{17}, 3\right)$

9) 4i – 3j – k, 3i + 7j – 10k, 2i + 5j – 7k బిందువుల ద్వారా పోయే తలం సదిశా సమీకరణాన్ని కనుక్కొని, i + 2j – 3k బిందువు, ఈ తలంలో ఉంటుందని చూపండి.

సాధన: $\bar{a} = 4i - 3j - k$, $\bar{b} = 3i + 7j - 10k$, $\bar{c} = 2i + 5j - 7k$, $\bar{d} = i + 2j - 3k$ అనుకొనుము.

$\bar{a}, \bar{b}, \bar{c}$ బిందువుల గుండా పోయే తలం సదిశా సమీకరణం,

$\bar{r} = (1 - t - s)\bar{a} + t\bar{b} + s\bar{c} \quad t, s \in R$

$\bar{r} = (1 - t - s)(4i - 3j - k) + t(3i + 7j - 10k) + s(2i + 5j - 7k)$

$\bar{d}$ బిందువు ఈ తలంపై ఉంటే,

$i + 2j - 3k = (1 - t - s)(4i - 3j - k) + t(3i + 7j - 10k) + s(2i + 5j - 7k)$

$i + 2j - 3k = (4 - 4t - 4s + 3t + 2s)i + (-3 + 3t + 3s + 7t + 5s)j + (-1 + t + s - 10t - 7s)k$

$i + 2j - 3k = (4 - t - 2s)i + (-3 + 10t + 8s)j + (-1 - 9t - 6s)k$

i, j, k అనురూప గుణకాలను సమానం చేస్తే,

$4 - t - 2s = 1 \Rightarrow t + 2s = 3$ ....(1)

$-3 + 10t + 8s = 2 \Rightarrow 10t + 8s = 5$ ....(2)

$-1 - 9t - 6s = -3 \Rightarrow 9t + 6s = 2$ ....(3)

(1), (2) లను సాధించగా,

$(t + 2s = 3) \times -4 \Rightarrow -4t - 8s = -12$

$10t + 8s = 5 \Rightarrow 10t + 8s = 5$

$6t = -7$

$\Rightarrow t = \frac{-7}{6}$

(1) నుండి $t + 2s = 3$

$\frac{-7}{6} + 2s = 3$

$2s = 3 + \frac{7}{6} = \frac{18+7}{6}$

$2s = \frac{25}{6} \Rightarrow s = \frac{25}{12}$

(3) నుండి

LHS = $9t + 6s$

$= 9\left(\frac{-7}{6}\right) + 6\left(\frac{25}{12}\right) = \frac{-21}{2} + \frac{25}{2} = \frac{-21+25}{2} = \frac{4}{2} = 2 =$ R.H.S.

$\therefore t = \frac{-7}{6}, s = \frac{25}{12}$ విలువలు (1), (2), (3)లను తృప్తిపరుస్తున్నాయి.

కావున, $\bar{d}$ బిందువు, $\bar{a}, \bar{b}, \bar{c}$ బిందువుల గుండా పోయే తలంలో ఉంటుంది.

10) $\bar{a}, \bar{b}, \bar{c}$ **లు అతలీయ సదిశలైతే,** $6\bar{a} - 4\bar{b} + 4\bar{c}$, $-4\bar{c}$ **బిందువులను కలిపే రేఖ,** $-\bar{a} - 2\bar{b} - 3\bar{c}$, $\bar{a} + 2\bar{b} - 5\bar{c}$ **బిందువులను కలిపే రేఖల ఖండన బిందువు** $-4c$ **అని చూపండి.**

సాధన: మొదటి జత బిందువులను కలిపే రేఖ సదిశా సమీకరణం,

$\bar{r} = (1 - t)(-4\bar{c}) + t(6\bar{a} - 4\bar{b} + 4\bar{c}), \quad t \in R$

$\bar{r} = (6t)\bar{a} + (-4t)\bar{b} + (-4 + 4t + 4t)\bar{c}$

$\bar{r} = (6t)\bar{a} + (-4t)\bar{b} + (8t-4)\bar{c}$ ....(1)

రెండవ జత బిందువులను కలిపే రేఖ సదిశా సమీకరణం,

$\bar{r} = (1-s)(-\bar{a} - 2\bar{b} - 3\bar{c}) + s(\bar{a} + 2\bar{b} - 5\bar{c}), \quad s \in R$

$\bar{r} = (-1+s+s)\bar{a} + (-2+2s+2s)\bar{b} + (-3+3s-5s)\bar{c}$

$\bar{r} = (2s-1)\bar{a} - (4s-2)\bar{b} + (-2s-3)\bar{c}$ ....(2)

(1), (2) లలో $\bar{a}, \bar{b}, \bar{c}$ ల అనురూప గుణకాలను సమానం చేస్తే,

$6t = 2s - 1 \quad \Rightarrow \quad 6t - 2s = -1$ ....(3)

$-4t = 4s - 2 \quad \Rightarrow \quad 4t + 4s = 2 \Rightarrow 2t + 2s = 1$ ....(4)

$8t - 4 = -2s - 3 \quad \Rightarrow \quad 8t + 2s = 1$ ....(5)

(3), (4)లను సాధించగా,

$6t - 2s = -1$

$2t + 2s = 1$

$8t = 0 \quad \Rightarrow t = 0$

(4) నుండి, $2t + 2s = 1$

$2(0) + 2s = 1$

$2s = 1 \Rightarrow s = \frac{1}{2}$

$t = 0, s = \frac{1}{2}$ విలువలు (5)వ సమీకరణాన్ని తృపిపరుస్తున్నాయి.

$\therefore$ $t = 0$ విలువను (1)లో వేసినా, లేదా $s = \frac{1}{2}$ విలువను (2)లో వేసినా, దత్త రేఖల ఖండన బిందువు $-4c$ అవుతుంది.

11) $\bar{a}, \bar{b}, \bar{c}$ లు అతలీయ సదిశలైతే సరళరేఖ $\bar{r} = 2\bar{a} + \bar{b} + t(\bar{b} - \bar{c})$, తలం $\bar{r} = \bar{a} + x(\bar{b} + \bar{c}) + y(\bar{a} + 2\bar{b} - \bar{c})$ ని ఖండించే బిందువును కనుక్కోండి.

సాధన: దత్తాంశం నుండి సరళరేఖ, $\bar{r} = 2\bar{a} + \bar{b} + t(\bar{b} - \bar{c})$.................(1)

తలం, $\bar{r} = \bar{a} + x(\bar{b} + \bar{c}) + y(\bar{a} + 2\bar{b} - \bar{c})$ ....(2)

సరళరేఖ, తలం ఖండించుకొనే బిందువు వద్ద,

$2\bar{a} + \bar{b} + t(\bar{b} - \bar{c}) = \bar{a} + x(\bar{b} + \bar{c}) + y(\bar{a} + 2\bar{b} - \bar{c})$ అవుతుంది.

$2\bar{a} + (1+t)\bar{b} - t\bar{c} = (1+y)\bar{a} + (x+2y)\bar{b} + (x-y)\bar{c}$

$\bar{a}, \bar{b}, \bar{c}$ అనురూప గుణకాలను పోలిస్తే,

$2 = 1 + y \Rightarrow \quad y = 2 - 1 = 1 \Rightarrow y = 1$

$1 + t = x + 2y \Rightarrow 1 + t = x + 2(1) \Rightarrow t - x = 1$ ....(3)

$-t = x - y \Rightarrow -t = x - 1 \Rightarrow t + x = 1$ .... (4)

(3) & (4) లను సాధించగా,

$$\begin{array}{l} t - x = 1 \\ t + x = 1 \\ \hline 2t \quad = 2 \end{array}$$

$t = 1$

(4) నుండి,

$t + x = 1$

$1 + x = 1 \Rightarrow x = 1 - 1$

$x = 0$

$\therefore$ $t = 1$ విలువను (1)లో వేసినా, $x = 0, y = 1$ విలువను (2)లో వేసినా, (1), (2)ల ఖండన బిందువు $2\bar{a} + 2\bar{b} - \bar{c}$ అవుతుంది.

*****

యూనిట్ **5**

సదిశల గుణనం

రెండు సదిశల అదిశా లబ్ధం లేదా బిందు లబ్ధం:

$\bar{a}$, $\bar{b}$ లు సదిశలు, వాటి మధ్యకోణం θ అనుకుందాం. $\bar{a}$, $\bar{b}$ ల అదిశాలబ్ధం లేదా బిందు లబ్ధాన్ని $\bar{a}.\bar{b}$గా రాస్తూ కింది విధంగా నిర్వచిస్తాం.

$\bar{a}.\bar{b} = 0$, $\bar{a}$, $\bar{b}$ ఏదైనా ఒకటి $\bar{0}$ అయితే

$= |\bar{a}||\bar{b}|\text{Cos}\theta$, $\bar{a} \neq 0 \neq \bar{b}$ అయి, $\bar{a}$ $\bar{b}$ల మధ్యకోణం 'θ' అయితే

Note:

(i) $\bar{a}.\bar{b}$ అదిశ

(ii) $\bar{a}$, $\bar{b}$ లు శూన్యేతర సదిశలై, వాటి మధ్యకోణం θ లఘుకోణం లేదా లంబకోణం లేదా గురుకోణం అయినపుడు వరుసగా

$\bar{a}.\bar{b} > 0$

$\bar{a}.\bar{b} = 0$

$\bar{a}.\bar{b} < 0$

(iii) $\theta = 0^0 \Rightarrow \bar{a}.\bar{b} = |\bar{a}||\bar{b}|$

ప్రత్యేకించి, $\bar{a}.\bar{a} = |\bar{a}||\bar{a}|\cos 0^o = |\bar{a}|.|\bar{a}|$

$\bar{a}.\bar{a} = |\bar{a}|^2$

లంబ విక్షేపం



$\bar{a} = AB$

$\bar{b} = CD$ లు రెండు శూన్యేతర సదిశలు

C, D బిందువుల నుంచి AB రేఖకు గీసిన లంబపాదాలు వరుసగా P, Q అయితే $\overline{PQ}$ సదిశను $\bar{a}$ పై $\bar{b}$ లంబవిక్షేప సదిశ అని, $|\overline{PQ}|$ ను $\bar{a}$ పై $\bar{b}$ లంబ విక్షేప పరిమాణం అని అంటారు.

1. $\bar{a}$ పై $\bar{b}$ **యొక్క లంబవిక్షేప సదిశ =** $\dfrac{(\bar{b}.\bar{a})\bar{a}}{|\bar{a}|^2}$

దాని పరిమాణం = $\dfrac{|\bar{b}.\bar{a}|}{|\bar{a}|}$

2. $\bar{b}$ పై $\bar{a}$ **యొక్క విక్షేప సదిశ =** $\dfrac{(\bar{a}.\bar{b})\bar{b}}{|\bar{b}|^2}$

పరిమాణం = $\dfrac{|\bar{a}.\bar{b}|}{|\bar{b}|}$

3. $\bar{a}, \bar{b}$ **లు రెండు సదిశలు అప్పుడు**

(i) $\bar{a}.\bar{b} = \bar{b}.\bar{a}$ (వినిమయ న్యాయం)

(ii) $(l\bar{a}).\bar{b} = \bar{a}.(l\bar{b}) = l(\bar{a}.\bar{b}),\ l \in R.$

(iii) $(l\bar{a}).(m\bar{b}) = lm(\bar{a}.\bar{b}),\ l, m \in R$

(iv) $(-\bar{a}).(\bar{b}) = \bar{a}.(-\bar{b}) = -(\bar{a}.\bar{b})$

(v) $(-\bar{a}).(-\bar{b}) = \bar{a}.\bar{b}$

Note: i, j, k పరస్పర లంబ యూనిట్ సదిశలు అయితే

$i.i = j.j = k.k = 1$

$i.j = j.k = k.i = 0$

సిద్ధాంతం: $\bar{a} = a_1 i + a_2 j + a_3 \bar{k}$

$\bar{b} = b_1 i + b_2 j + b_3 \bar{k}$ అయితే

$\bar{a}\cdot\bar{b} = a_1b_1 + a_2b_2 + a_3b_3$

Note: (i) $\bar{a}, \bar{b}$ **శూన్యేతర సదిశల మధ్యకోణం 'θ' అయితే**

$$\theta = \cos^{-1}\left(\frac{\bar{a}.\bar{b}}{|\bar{a}||\bar{b}|}\right)$$

$$\theta = \cos^{-1}\left(\frac{a_1b_1 + a_2b_2 + a_3b_3}{\sqrt{a_1^2 + a_2^2 + a_3^2}\sqrt{b_1^2 + b_2^2 + b_3^2}}\right)$$

(ii) $\bar{a}, \bar{b}$ పరస్పర లంబ సదిశలు $\Leftrightarrow a_1b_1 + a_2b_2 + a_3b_3 = 0$

రెండు సదిశల సదిశాలబ్ధం (వజ్ర లబ్ధం)

$\bar{a}$, $\bar{b}$ లు సరేఖీయాలు కాని శూన్యేతర సదిశలు, వాటి మధ్యకోణం θ. $\bar{n}$ అనే యూనిట్ సదిశ $\bar{a}$, $\bar{b}$ లు రెండింటికీ లంబంగా ఉంటూ ($\bar{a}$, $\bar{b}$, $\bar{n}$) కుడిచేతి వ్యవస్థ అయితే $\bar{a} \times \bar{b}$ని, $|\bar{a}||\bar{b}| \sin\theta\, \bar{n}$ గా నిర్వచిస్తాం.

